## ప్రజాతీర్పును శిరసావహిస్తాం

◆ మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, డిసెంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికలప్పుడేనని, ఎన్నికలు ముగిసిన తర్వాత అధికార పక్షం, ప్రతిపక్షం సమన్వయంతో నియోజక అభివృద్ధిలో ముందుకు సాగుతామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కశిరెడ్డి నారాయణరెడ్డికి అభినందనలన్నారు. పాలకపక్షం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాటాలకు ముందుంటామని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాన్‌గల్, డిసెంబర్ 5 : వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో అంటువ్యాధులపట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వైద్యసిబ్బంది శ్రీనివాస్, సంతోషమ్మ, సుమనశ్రీ పాల్గొన్నారు.

## విద్యాసామర్థ్యాలు పెంపొందించాలి

పాన్‌గల్, డిసెంబర్ 5 : విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర పరిశీలకుడు మణికంఠ, జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, జీసీడీవో సుబ్బలక్ష్మి అన్నారు. మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతోపాటు కేతేపల్లిలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు వారు హాజరై పరిశీలించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, రవికుమార్, పాల్గొన్నారు.

## పూడ్చిన మృతదేహానికి పోస్ట్‌మార్టం

● పెంచికలపాడులో ఘటన ● మృతిపై అనుమానంతో ఫిర్యాదు

గట్టు, డిసెంబర్ 5 : పూడ్చిన మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టం చేసిన ఘటన పెంచికలపాడు శివారులో ఈ క్రతువును నిర్వహించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెంది శివను ఆయన పెద్దనాయన కుర్మన్న దత్తత తీసుకున్నాడు. తన కుమారులతోపాటు శివ ఆలనాపాలనా చూసుకుంటూ అదే గ్రామానికి చెందిన రాధతో తొమ్మిదేండ్ల కిందట వివాహం చేశాడు. వీరికి ఇద్దరు సంతానం. ఇదిలావుండగా నవంబరు 28వ తేదీ తెల్లవారుజామున విద్యుతాఘాతంతో తన భర్త మృతిచెందాడని రోదిస్తూ మామ కుర్మన్న ఇంటి వద్దకు వచ్చారు. కుర్మన్నతోపాటు వారి కుటుంబ సభ్యులు వెళ్లిచూడగా శరీరంలోని పలు భాగాల్లో గాయాలైనట్లు గుర్తించిన వారు విద్యుదాఘాతంతోనే శివ మృతిచెందాడని తేల్చారు. ఈ క్రమంలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో శివ గొంతు చుట్టూ కూడా గాయాలు కావడాన్ని చూసిన అందరూ కూడా విద్యుదాఘాత గాయాలను అనుమానించారు. అయితే శివ అంత్యక్రియలు నిర్వహించిన రోజు నుంచి అతడిభార్య రాధ ప్రవర్తనలో మార్పు గమనించిన కుర్మన్న, అతని కుటుంబసభ్యులు, బంధువులు కుర్మన్న మృతిపై అనుమానాలున్నాయని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుర్మన్న ఫిర్యాదు మేరకు ఎస్సై నందికర్ కేసు నమోదు చేశారు. పూడ్చిన శివ మృతదేహాన్ని వెలికి తీసి పోస్ట్‌మార్టం నిర్వహించారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

కల్వకుర్తి, డిసెంబర్ 5 : వానకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 5,500 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 ధర చెల్లిస్తున్నామని చెప్పారు. రైతులు దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.

## పీజీ సెంటర్‌లో స్పాట్ అడ్మిషన్స్

కొల్లాపూర్, డిసెంబర్ 5 : పీజీ సెంటర్‌లో డిగ్రీ పాస్ అయిన వారు ఎంఏ తెలుగు, ఎంఏ ఇంగ్లిష్, మాథమ్యాటిక్స్, కామర్స్, ఎమ్మెస్‌డబ్ల్యూలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ ఉన్నాయని ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు విద్యార్థులు చివరితేదీ ఈనెల 8లోగా కళాశాలలో వివరాలు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వివరాలకు 9618414796/ 9908740482లో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# అకాలవర్షం.. అపారనష్టం



లింగాలలో నేలకొరిగిన వరి పంట

### బల్మూరులో..

బల్మూరు, డిసెంబర్ 5 : తుఫాన్ ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా ముసురువాన, ఈదురు గాలులు ఉండడంతో ప్రజలు ఇండ్ల నుంచి ఎవరు బయటకు రాలేకపోయారు. చల్లని వాతవరణం నెలకొనడంతో ప్రజలు ఇండ్ల ... ఉన్నారు.





కడ్తాలలో వానలో వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు



కడ్తాల్: వర్షంలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

### ◆ ఆందోళనలో రైతన్న

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 5 : మిగ్ జాం తుఫాన్ ప్రభావం వల్ల మండలంలోని అన్ని గ్రామాల్లో తెల్లవారుజాము నుంచి ముసురు వర్షంతో గ్రామాల్లో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు రోడ్లపై వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, పాతఇండ్లలో నివసించే ప్రజలకు తగు సూచన సలహాలను అందిస్తున్నారు. కురుస్తున్న వర్షాలకు రైతుల పంటలకు తీవ్రనష్టం వాటిల్లే ప్రభావం కనిపిస్తుంది. దీంతో రైతుల పంటలు దెబ్బతినకుండా వ్యవసాయ అధికారులు సూచనలను అందించారు.

### లింగాలలో..

లింగాల, డిసెంబర్ 5 : రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వాతావరణశాఖ తెలిపిన సమాచారం ప్రకారం 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వరి పంటలు నేలకొరిగాయి. ఈదురు గాలులకు తోడు అకాల వర్షాలు కురుస్తుండడంతో వరిపంట నేలకు వరిగి నీటిపాలయ్యాయి. చేతికొచ్చిన వరి పంట నీటిపాలు కావడంతో రైతులు చేసేదేమి లేక లబోది బో మంటున్నారు. మండలంలో ఇప్పటికే కొంతమంది రైతులు వరి పంట కోతలు చేసుకోగా మరికొంతమంది వరి కోత యంత్రాలు సకాలంలో రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

### మండలంలో వాన

కడ్తాల్, డిసెంబర్ 5 : మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి మండల వ్యాప్తంగా ముసురు కురుస్తుంది. ముసురు వానకు ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతోపాటు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చల్లటి గాలి వీస్తుండంతో ప్రజలు స్వెట్టర్లు, రెయిన్‌కోట్లు ధరించారు. దీంతొ వకి పంటకు నష్టం కలుగుతుందని రైతులు భయపడుతున్నారు.

# జాతీయ బాలలసైన్స్‌పోటీలకువిద్యార్థిని ఎంపిక

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 5 : తెలంగాణ రాష్ట్రస్థాయి 31వ జాతీయ బాలలసైన్స్ కాంగ్రెస్ పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వెన్నచర్ల విద్యార్థిని ఎంపిక చేశారు. బేగంపేటలో నిర్వహించే ఈ పోటీలకు జిల్లా నుంచి వెన్నచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శివమణి రూపొందించిన ఆవు బూడిద, ఔషధ గుణాలు కలిగిన మొక్కల బూడిదతో ధాన్యం నిల్వ సామర్థ్యం, కూరగాయల నిల్వసామర్థ్యాన్ని పెంపొందించడం ప్రాజెక్టుపై జాతీయస్థాయికి ఎంపికైంది. టీచర్ రాజశేఖర్‌రావు ఆధ్వర్యంలో ప్రాజెక్టు రూపొందించడం అభినందనీయమని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు తెలిపారు. గతంలో కూడా ఇదే పాఠశాల నుంచి అంతర్జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో బంగారు పతకం సాధించారన్నారు.



విద్యార్థిని శివమణిని అభినందిస్తున్న విద్యాధికారులు

## కనీస వసతులు లేకుంటే అనుమతులు రద్దు

● పెట్రోల్ బంకుల యజమానులను హెచ్చరించిన డీటీ

ఆమనగల్లు, డిసెంబర్ 5 : పెట్రోల్‌బంకులను ఇష్టానుసారంగా కనీస వసతులు కల్పించకపోతే అనుమతులు రద్దు చేస్తామని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న పెట్రోల్ బంకులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బంకుల యజమానులు నిర్వహిస్తున్న తీరులో జవాబుదారి తనం లోపించిందని అసహనం వ్యక్తం చేశారు. వినియోగదారుల ఫిర్యాదులు వస్తున్న తరుణంలో తనిఖీలు నిర్వహించమన్నారు. అనంతరం ఆయా బంకుల్లో రికార్డులు పరిశీలించారు.

## ఆధార్‌సెంటర్ల సేవలను వినియోగించుకోవాలి

కడ్తాల్, డిసెంబర్ 5 : ఆధార్ సెంటర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆధార్‌కార్డు కావాల్సిన వారు, మార్పులు, చేర్పులు కోసం, మొబైల్ నెంబర్ అప్డేట్ తదితర సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న తనిఖీ

తిమ్మాజిపేట, డిసెంబర్ 5 : మండలంలో 2022–23 సంవత్సరంలో ఉపాధి పనులను సామాజిక తనిఖీ బృందాలు పరిశీలిస్తున్నాయి. మండలంలో గత సంవత్సరం కాలంగా 3.50 కోట్లతో ల్యాండ్ లేవలింగ్, ప్లాంటేషన్, నర్సరీలు, ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. వీటి నాణ్యత, సక్రమంగా పనులు చేపట్టారా, కూలీలకు వేతనం ఇచ్చారా, హాజరు తదితర వివరాలను గ్రామాల్లో పనుల వద్ద పరిశీలిస్తున్నారు.

## ఆడపిల్లలను చదవనిద్దాం

కల్వకుర్తి రూరల్, డిసెబర్ 5 : ఆడపిల్లలను ఎదగనిద్దామని.. చక్కగా చదివించి సమాజంలో సముచిత స్థానం కల్పించుదామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని తోటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బేటీ పడావో.. బేటీ బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బేటీ పడావో.. బేటీ బచావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఏఎన్ఎం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచనేల ఆరోగ్య దినోత్సవం

అమ్రాబాద్, డిసెంబర్ 5 : మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయాధికారి సందీప్ ఆధ్వర్యంలో ప్రపంచనేల ఆరోగ్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు భూసారం, భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో 70శాతం మంది ప్రజలు నేలను నమ్ముకునే జీవనం సాగిస్తున్నారని ఈ క్రమంలో పంట ఉత్పత్తులను పెంచేందుకు నేలకు భూసార పరీక్షలు అవసరమని ఏవో సందీప్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో భార్గవి, రమేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పప్పు దినుసుల పంటలే మేలు

బిజినేపల్లి, డిసెంబర్ 5 : నేలా ఆరోగ్యం కోసం రైతులు పప్పుధాన్య పంటలను సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నేలా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలఆరోగ్యం, పరిరక్షణను రైతులకు వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, శైల, శంకర్, లావణ్య ఉన్నారు.

### మట్టిపరీక్షలతో అధిక దిగుబడి

బిజినేపల్లి, డిసెంబర్ 5 : ప్రతి రైతు పొలంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలని పాలెం వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ పుష్పవతి అన్నారు. మంగళవారం మండలంలోని గంగారం గ్రామంలో రైతువేదికలో ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించారు. రైతులందరు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



పాలెం వ్యవసాయ కళాశాలలో మాట్లాడుతున్న అసోసియేషన్ డీన్

### ఆవంచలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 5 : మండలంలోని ఆవంచ గ్రామంలో మంగళవారం ప్రపంచనేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయాధికారి సాయిరాం నేలా, మట్టిపై పలు విషయాలను వివరించారు. మట్టి స్వభావాన్ని, ప్రాముఖ్యతను, భూసార పరీక్షల వలన పంట దిగుబడులను పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.